# Nettlink makes Rs 1.44 cr profit


| | | | | | |
|---|---|---|---|---|---|
| Pub Date: | 15 Feb 2017 | Publication: | Andhra Jyoti | Edition: | Hyderabad |
| Journalist: | Bureau | Language: | Telugu | Page No.: | 9 |
| CCM: | 13.57 | MAV: | 37991.24 | Circulation | 75272 |




## నెట్‌లింక్స్ లాభం రూ. 1.44 కోట్లు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) : హైదరాబాద్‌కు చెందిన నెట్‌లింక్స్ లిమిటెడ్.. డిసెంబరు త్రైమాసికంలో 1.44 కోట్ల రూపాయల నికర లాభాన్ని ప్రకటించింది. అంతకుముందు ఏడాది (83 లక్షల రూపాయలు)తో పోల్చితే నికర లాభం 90 శాతం వృద్ధి చెందింది. అనుబంధ సంస్థల కన్సాలిడేషన్, గ్రూప్ పునర్ వ్యవస్థీకరణ కారణంగా లాభదాయకత భారీగా పెరిగిందని కంపెనీ పేర్కొంది. జర్మనీ, బెర్లిన్‌కు చెందిన బిజినెస్ మేనేజ్‌మెంట్ కంపెనీలో 95 శాతం వాటా చేజిక్కించుకోవటంతో యూరోపియన్ మార్కెట్లోకి అడుగుపెట్టినట్లు నెట్‌లింక్స్ తెలిపింది. కాగా త్రైమాసిక కాలంలో కంపెనీ కన్సాలిడేటెడ్ రాబడులు 4.48 కోట్ల రూపాయలుగా ఉన్నాయి. మంగళవారం బిఎస్ఇలో కంపెనీ షేరు 6.42 శాతం లాభంతో 110.20 రూపాయల వద్ద క్లోజైంది.